సోషల్ వెల్ఫేర్ స్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్డు మార్గంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/కాలేజీని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలతో పాటు డార్మెట్రీ, డైనింగ్ హాల్, వంట గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వారానికి నాలుగుసార్లు చికెన్, రెండు సార్లు మటన్‌తో భోజనం పెట్టాలని సూచించారు. కోడిగుడ్లు, పండ్లు కూడా పంపిణీ చేయాలన్నారు. అనంతరం విద్యార్థులందరితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొమ్ము వేణుమాధవరావు, డీఎస్ రూప్లా, కృష్ణ, సుభాషిణి, వెంకట రమణ పాల్గొన్నారు.

హాస్టళ్లను పరిశీలించిన తహసీల్దార్

హాస్టల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న మహిపాల్‌రెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 23 : మండలంలోని చినమడూరు, దేవరుప్పుల హాస్టళ్లను తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు హాస్టళ్లను తనిఖీ చేసినట్లు వివరించారు. విద్యార్థులకందిస్తున్న భోజనం, హాస్టల్ పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్‌ను పరిశీలించగా సంతృప్తిగా ఉన్నాయన్నారు. చినమడూరులో డైనింగ్ హాల్ శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులు వరండాలో భోజనం చేస్తున్నారని ఆయన తెలిపారు. పలు కారణాలతో పదుల సంఖ్యలో విద్యార్థులు గైర్హాజర్‌లో ఉన్నట్లు వార్డెన్ యాకయ్య తెలిపారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు పంపుతామన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాజు, ఆంధ్రయ్య ఉన్నారు

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : డీఎంహెచ్‌వో

లింగాలఘనపురం, నవంబర్ 23 : దవాఖానకు వచ్చే రోగులకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు అన్నారు. మండలంలోని నెల్లుట్ల హెల్త్ సబ్‌సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించడంతో పాటు టీకా(ఇన్యుమజేషన్) కార్యక్రమాన్ని పరిశీలించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఖర్చుకు వెనుకాడడం లేదన్నారు. సిబ్బంది సైతం అంకితభావంతో సేవలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సంపూర్ణ, స్వరూప పాల్గొన్నారు.

దుబ్బగుంటపల్లి పాఠశాలకు మైక్‌సెట్ అందిస్తున్న దినేశ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలి

బచ్చన్నపేట, నవంబర్ 23 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ చేయూతనివ్వాలని పూర్వ విద్యార్థి రొండ్ల దినేశ్ అన్నారు. మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.20 వేల విలువైన మైక్‌సెట్‌ను శనివారం అందించారు. పూర్వ విద్యార్థులు స్కూల్ డ్రెస్సులు, టై, బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదన్నారు. అందుకే తనవంతుగా పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆమీర్, ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత, మమత, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రత్నం, రఘుమూర్తి, రజిత, ప్రవీణ్ పాల్గొన్నారు.

పుట్‌పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ఏరియాల్లో పుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడి వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్ ఏరియాలో పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న పలువురికి పోలీసులతో పాటు మున్సిపల్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. పుట్‌పాత్‌లను ఆక్రమించడం సరైంది కాదన్నారు. దీంతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజేశ్, చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

సంపాదించుకోవచ్చు

★ మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-325695

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

- ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి
- జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున

రిలే దీక్షలకు మద్దతు ప్రకటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ అనుబంధ వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార నిరసన దీక్షలకు బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎస్పీ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితోపాటు పోకల జమున మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చకుండా దివ్యాంగులకు అన్యాయం చేస్తున్నదని తెలిపారు. దివ్యాంగులకు కేటాయించిన రూ.9 కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని వారు విమర్శించారు. దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పింఛన్ రూ.4 వేలకు ప్ర భుత్వం పెంచకుంటే సీఎం రేవంత్‌రెడ్డితో యుద్ధమేనని వీహెచ్‌పీఎస్ హెచ్చరించింది. ఏడాది క్రితం ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించకుంటే ఈ నెల 26న చలో హైదరాబాద్ పేరిట దివ్యాంగుల విజృంభణ మహాసభ నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, కమలమ్మ, నాయకులు పసుల ఏబేల్, నీల యాదగిరి, ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్మభిక్షం, బోడ నరేందర్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నగేశ్, జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, ఎంఎస్పీ నాయకులు ఇనుముల నర్సయ్య, సందెన రవీందర్, బొట్ల మహేశ్, కొడిదేటి కుమార్, అల్వాల నర్సింగరావు, నీర్మాల భాస్కర్, మేడ సుధాకర్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగుతో పెరగనున్న దిగుబడులు

వ్యవసాయ శాస్త్రవేత్త అనిల్‌కుమార్

రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త అనిల్‌కుమార్

దేవరుప్పుల, నవంబర్ 23: అధిక సాంద్రత కలిగిన పత్తిని సాగు చేస్తే రైతులకు దిగుబడులు పెరుగుతాయని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో నాగారపు యాకయ్య సాగు చేసిన పత్తి పంటను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో శాస్త్రవేత్త అనిల్‌కుమార్ మాట్లాడారు. అధిక సాంద్రత పత్తి సాగులో ఎకరాకు 25 వేల నుంచి 35 వేల మొక్కలు నాటాలన్నారు. దీంతో ఎకరాకు 9 నుంచి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ.5 వేలు రైతు ఖాతాలో జమచేస్తుందన్నారు. మరో శాస్త్రవేత్త మమత మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగుకు వర్షాధార తేలిక నేలలు, భూసారం తక్కువ ఉన్న నేలలు అనుకూలమన్నారు. ఏవో దివ్య మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు అనంతరం ఆరుతడి పంటలు వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భాస్కర్, చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, క్రిస్టల్ సీడ్స్ రిప్రజంటేట్లు సంపత్‌కుమార్, విక్రంరెడ్డి ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

26న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో ఢిల్లీ కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. పరశురామ్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని సాధన సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ఆమోద సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని విజయవంతం చేయడానికి అంబేద్కరీయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. గట్టగల్ల సంజీవ, ప్రసాద్, నగేశ్, కరుణాకర్, ఎల్లేశ్, శ్యామ్ పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

గొల్లకురుమ యువసేన కార్యవర్గం

దేవరుప్పుల, నవంబర్ 23: మండలంలోని పెదమడూరులో గొల్ల కురుమ యువసేన నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జుంకాల భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కర్రె బుచ్చిబాబు, కార్యదర్శులుగా దేవర సోమన్న, వర్రె ఐలయ్య, సభ్యులుగా చొప్పరి రవి, దేవర చిన సోమన్న, సంగి రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గొల్లకురుమ యువసేన నాయకులు దండెబోయిన ఉమేశ్, దేవర శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులు సేవాభావంతో ముందుకెళ్లాలి

లింగాలఘనపురంలోని పీహెచ్‌సీ వద్ద వైద్య విద్యార్థులు

లింగాలఘనపురం, నవంబర్ 23 : సమాజంలో వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని, సేవాభావంతో ముందుకెళ్లాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ రవితేజ అన్నారు. జనగామలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం పీహెచ్‌సీని సందర్శించారు. వైద్యవిద్యకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ గ్రామాల్లో సరికొత్త రోగాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. అందుకు అణుగుణంగా శాస్త్రజ్ఞులు మెడిసిన్ కనుగొంటున్నారన్నారు. అనారోగ్యానికి గురైన పేదలకు వైద్య సేవలందించి ప్రాణదాతలుగా నిలువాలని రవితేజ పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పావని పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో శ్రీనారసింహ సుదర్శన హోమం

జఫర్‌గఢ్‌లో సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

జఫర్‌గఢ్, నవంబర్ 23 : వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఆలయంలో శ్రీ నారసింహ సుదర్శన హోమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ప్రధాన అర్చకులు సంగంపాలు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి సుప్రభాతం, సేవాకాలం, ప్రాభోధకి, పారాయణములు, మూర్తి కుంభస్థాపన, అగ్ని ప్రతిష్ట, సుదర్శన నారసింహ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహనం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఆదివారం ఉదయం సుప్రభాతం, సేవా కాలం, ప్రాభోధకి, 9 గంటలకు ని త్యాహవచనం, పారాయణములు నిర్వహించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం కొనసాగుతుందని అర్చకుడు వెంకటాచార్యులు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు గరుడ వాహనంపై స్వామి వారి ఊరేగింపు ఉంటుందన్నారు.

'తెలుగు అభ్యాస దీపిక' ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : పదో తరగతి విద్యార్థుల సౌకర్యార్థం తెలుగు అభ్యసన అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సంకలనం చేసిన 'తెలుగు అభ్యాస దీపిక'ను శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదో తరగతి వార్షిక పరీక్షల్లో వచ్చిన ప్రశ్నపత్రాల ఆధారంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా దీపికను రూపొందించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు ఈ పుస్తకాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కే రాము, ఏఎంవో శ్రీనివాస్, సీఎంవో నర్సింహారావు, జీసీడీవో గౌసియా బేగం, తెలుగు అభ్యసన అభివృద్ధి వేదిక బాధ్యులు బీటుకూరు శేషుకుమార్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

జానపద నృత్య పోటీలకు విద్యార్థులు ఎంపిక

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : హైదరాబాద్‌లోని ఎస్ఈఆర్టీ గోదావరి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుర్తి మండలం వావిలాల జడ్పీ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు హసీనా, జేశ్మిత, పూజిత, అను, మిన్ను, ఆశారాణి జట్టు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి జానపద నృత్య పోటీలకు వీరు వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

జానపద నృత్య పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

దేవరుప్పులలో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దేవరుప్పుల, నవంబర్ 23: స్కూల్ బస్సుల్లో అటెండర్లు ఉండాలనే నిబంధన పాటించకపోవడంతోనే స్కూల్ బస్సు కింద పడి బాలుడు చనిపోయాడని, దీనికి కారణమైన బాలయేసు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమగౌడ్ అన్నారు. పాఠశాల యాజమాన్యం వైఖరికి నిరసనగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పాఠశాల బస్సులను రోజువారీ డ్రైవర్లు నడుపుతున్నారని, వారికి తగిన వేతనం ఇవ్వడంలేదని ఆరోపించారు. బస్సుల విషయంలో ప్రమాణ పాటించడం లేదని ఆర్టీవోకు ఫిర్యాదు చేశామన్నారు. వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జిల్లాలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వాహన యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదల లవకుమార్, మామిడాల రమేశ్, యాకన్న రాథోడ్, కీర్తన, ఆర్య, శ్రీనాథ్, రాజేశ్ పాల్గొన్నారు.

శైవ క్షేత్రాల దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సులు : ఆర్టీసీ ఆర్ఎం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం ప్రత్యేక పంచారామ దర్శన యాత్రకు సూపర్ లగ్జరీ బస్సులు నడిపిస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. 27న హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సు నడుపుతామన్నారు. ఈ యాత్రలో భక్తులు ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి అమరలింగేశ్వరస్వామి, భీమవరం సోమేశ్వరస్వామి, పాలకొల్లు క్షీరలింగేశ్వరస్వామి, ద్రాక్షారామం భీమేశ్వరస్వామి, సామర్లకోట భీమేశ్వరస్వామి దర్శించుకోవచ్చన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై గురువారం అన్ని క్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి శుక్రవారం ఉదయం హనుమకొండ చేరుకుంటుందన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కలెక్టర్‌తో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : ప్రభుత్వ వసతి గృహాలతో పాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష నిర్వహించారు. శాంతికుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో ఇటీవల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరుగుతున్న సంఘటనలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని తెలిపారు. విద్యార్థులకు రుచి, శుచితో పాటు మెనూ ప్రకారం ఆహారం అందించాలని పేర్కొన్నారు. అలసత్వం వహించే ఉద్యోగులు, సిబ్బందిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. వివిధ శాఖల కార్యదర్శులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండేళ్లుగా ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తుతున్న హాస్టల్స్‌ను గుర్తించి తక్షణమే అందులో తనిఖీలు చేపట్టాలన్నారు. ఘటనలకు గల కారణాలు, సమస్యలు, పరిష్కార మార్గాలు చూపెట్టాలని ఆమె సూచించారు. వంట పని వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు వంట పాత్రలను శుభ్రపర్చడం, శుభ్రమైన ఆహారం అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

ఫుడ్‌సేఫ్టీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు : కలెక్టర్

జిల్లా స్థాయి అధికారులతో ఫుడ్ సేఫ్టీ అండ్ మానిటరింగ్ కమిటీని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆధ్వర్యంలో నలుగురితో కలిపి ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి కలిగిన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 99 శాతం పూర్తయిందని తెలిపారు. సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సరిపడా డాటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకున్నామని వివరించారు. తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా అవగాహన కల్పించినట్లు తెలిపారు. గురుకులాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వాటర్ ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న పింకేశ్ కుమార్

కలెక్టరేట్‌లో వాటర్ ప్లాంట్ పనులు షురూ..

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలతో పాటు విధులు నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బంది దాహార్తిని తీర్చేందుకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చర్యలు చేపట్టారు. శనివారం కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు పనులను అధికారులు ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ వాటర్ ప్లాంట్ పనులను పర్యవేక్షించారు. 'కలెక్టరేట్‌లో తాగునీటి గోస' అనే శీర్షికతో గత నెల 26వ తేదీన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి నాడు స్పందించిన కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పనులు ప్రారంభించడంపై ప్రజలతో పాటు ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వడిచర్లలో ఘనంగా అయ్యప్పపడిపూజ

పడిపూజలో పాల్గొన్న భక్తులు

లింగాలఘనపురం, నవంబర్ 23 : మండలంలోని వడిచర్లలో శనివారం జరిగిన పడిపూజ గ్రామస్తులను ఆకట్టుకుంది. స్థానికుడు చిటుకుల వెంకటేశ్వర్లు అయ్యప్ప దీక్ష చేపట్టి 18వ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబుపేటకు చెందిన గురుస్వామి బూడిద అంజయ్య నేతృత్వంలో తాత్కాలికంగా మండపాన్ని ఏర్పాటు చేశారు. పడి ముందు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, పుష్పాలతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు మల్లేశం, కరుణాకర్, యాదగిరి, చిటుకుల అంజయ్య, బొల్లంపెల్లి మహేందర్, కస్తూరి వేణుగోపాల్‌రావు, బాలు, గాదె పాక విష్ణు , మహేశ్ , గణేశ్ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు బియ్యం చేయూత

జఫర్‌గఢ్, నవంబర్ 23 : మండల కేంద్రంలోని అయ్యప్ప మాలధారులకు స్థానికుడు పట్టపూరి దాసు 50 కిలోల బియ్యాన్ని శనివారం అందించారు. స్వాముల బిక్ష కోసం తనవంతు చేయూతనందించినట్లు ఆయన తెలిపారు. గురుస్వాములు ఎంపీ బ్రహ్మం, కొత్వాల కుమార్ పాల్గొన్నారు.


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, నవంబర్ 23 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం ఆలయంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. హనుమకొండ, హైదరాబాద్‌కు చెందిన కుదురుపాక సారంగాపాని–రాణి, కాజా నిఖిల్– ప్రియంక, ఆనంద్ కులకర్ణి– సురిచి కులకర్ణి బానోత్ వెంకటాస్వామి నాగరాణి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ–మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మనపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల